# మధురఘట్టాలు

రచన : మునిపల్లె రాజు

చీకట్లో గార్బోకళ్ళు తెరుముకొన్నాన్నై గంట నించీ. మోహించి వెనుదిరిగిన నాజీవితపుఇరవై ఒకటో మజిలీవద్ద లేవు గార్బోకళ్ళు. "నీళ్లు" మాత్రం నిలిచిపోయాయి—మైలురాయి ముంగిట.

డియ్యర్ అబ్బాస్, నీ హాలీవుడ్ మకాంలో మరిచిపొయ్యావా—క్రిస్టియానా రాణి గార్బోగా పునర్జన్మించిందని రాయటం! ఇక నీ పుస్తకాలు చదవను జాగ్రత్త!

గొంతు ఖం...గ్...ఖంగ్...మని ఏడుస్తున్నది. వ్యధితగానం పెగిలి ఒలకపోతోంది.

గార్బో త్రవ్విన గుండె సొరంగాల్లో దాగి నా శక్తిని పరీక్షించాలనా నీ ఆంతర్యం? నీలిరంగు గుండెనెత్తురు అడుగుపొరల్లో వుద్భవించి వుత్పాతమవుతూన్న దొంగ దగ్గు! నాక్షమను కదిల్చి, కొల్లుస్తూన్న యీ వెర్రి దగ్గుతో పోట్లాడి ఎంతకాలం వృధాచెయ్యను ప్రభూ!...అమ్మా...నా హృదయాన్ని ఒత్తవా?...నా పాటలంటే నీకు యింపు లేదా.. తల్లీ!

నిలిచివున్న నాలుగు హృదయనాళాలూ తెగిపోతున్నాయి-పాట అంతిమస్థాయిలో వున్నది. అలసట ఆక్రమించింది-నా గుండె సొరంగాల్ని, గార్బో కన్నీళ్లు రాలిపోతున్నయ్యా ఏమిటి?

మైలురాయి ముందు చిన్న చింతచెట్టు క్రీనీడల మధ్య చతికిలపడ్డా. అయ్యో, నీపిచ్చి తగలెయ్యా, యీ పరిగెత్తేవంత చీకట్లో మధ్యటోయ్-నీ తాపానికి చిరునీడలు?

స్తంభించిన దివ్వా—గ్రుంగని నల్లమేఘాలక్రింద ఆరిపోయింది. ఎంత తీక్ష్ణదృష్టి!—నీకా — గార్బో కళ్లను చూడలేని అంధుడా!—దృ.....ష్టి.... వ—హ్వా...!

మృగాలు మనుషు లవుతారని రాసే యీనాస్తికుడితో ఎందుకొచ్చిన కంఠశోష!!




ఆరోగ్యజీవనము

మీ అందుబాటులోనే వుంది

మనం ప్రకృతికి దూరమౌతున్నాము

అటులనే ఆరోగ్యానికినీ

కాని, గృహిణి ఆరోగ్యముగ వుండనియెడల మొత్తము గృహమే అనారోగ్యమై అనాకర్షవంతమై వుంటుంది. స్త్రీ ఆరోగ్యమును ఏ పరిస్థితులందైనను కాపాడుకోవాలి. స్త్రీకి ఆరోగ్యజీవనము అందుబాటులోనే వుంది.

"లోధ్ర" స్త్రీలకు ఆరోగ్యజీవనమును ప్రసాదిస్తుంది. లోధ్ర సేవనము గర్భాశయ రోగములను నిర్మూలించి సౌందర్య సౌఖ్యజీవనమును ప్రసాదిస్తుంది.

సుదతుల సౌఖ్య సౌందర్య జీవనమునకు

లోధ్ర

కేసరి కుటీరం లిమిటెడ్., మద్రాసు.

తెలుగుజిల్లాలకు, నైజాముకు ఏజెంట్లు:
సీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.



# ఇప్పుడు మిగిల్చే ప్రతి రూపాయితో

యుద్ధం ముగిసిపోయిన తర్వాత ఎక్కువ కొనగలరు. ఈనాడు ధరవరులు అత్యధికంగా ఉంటూ ఉండగా మనం వస్తువులను కొంటే డబ్బుదండుగేగాని గిట్టుబాటు కాదని తెలిసినసంగతే గదా! అంతేకాక ధరలు తగ్గుదలలో ఉన్న మాట జ్ఞాపకం ఉంచుకొండి. ఒక ఏడాదిక్రిందటికి ఈనాటికి బట్టలధరలలోనూ, ఆహార ధాన్యాల వెలలలోను, మందులు మొదలైన వాటి ఖరీదులలోను ఎంత తేడా కలిగిందో చూడండి. బుద్ధిమంతుడు తన డబ్బు కూడిక చేసుకొన్నాడు. మునుపటికంటె యిప్పుడు చవకగా కొనుక్కోకలడు. అన్నిటికంటె వివేకమైన పని యేమిటంటే వీలైనంత యెక్కువగా ఈనాడు కూడికచేస్తే, యుద్ధానంతర శాంతికాలంలో మీ డబ్బుతో రెండురెట్లయినా అధికం కొనవచ్చును.

మీరు మిగిల్చే ధనం భద్రమైన పెట్టుబడిగా ఉండేటట్లు జాగ్రత్తపడండి. ఈ రోజులలో సొమ్ములు, భూమి, యిళ్లూ, తయారు చేయబడే సామగ్రీ మొదలైనవి కొనడంలో ధనం వ్యయం చెయ్యడం నష్టమే అవుతుంది. వీటి ఖరీదులు అమిత హెచ్చుగా ఉన్నవి. కొన్నాళ్లకు తగ్గిపోగలవు చూడండి.

మీ ధనం సురక్షితంగా ఉండాలన్నా, న్యాయమైన లాభం రావలన్నా, ప్రభుత్వ ఋణాలలోనో, దేశీయ సేవింగ్సు సర్టిఫికేట్లలోనో, ఇన్సూరెన్సు (భీమా)లోనో, సహకారసంఘాలలోనో, తపాలాఫీసు సేవింగ్సు బ్యాంకులోనో, సేవింగ్సుబ్యాంక్ అకౌంటులోనో వెయ్యండి.

## వీలైనంత ఎక్కువగా కూడిక చెయ్యండి. మిగిల్చినదంతా పెట్టుబడి పెట్టండి

దేశీయ యుద్ధరంగంవారు దేశీయులకు చేసే విజ్ఞప్తి.

AAA 1113 TG.

నక్కలతో మారు కూసి తిరిగి, తిరిగి రోదించింది నాదగు! గాయాలగుండె చిరిగిన పుటల... పుట పుటల్ని వింటూ...కాటుక కళ్లతో మూగవోయిన వీణె స్నేహితురాలయింది!

జేబుగుడ్డ కందిపోయిన ముఖాన్ని ఆదరించింది- మెల్లగా నిద్రించిన నిశ నామజిలీ రాయి ముందుకు మేల్కొవి మాట్లాడింది.

"ఏమిటది—నీ ఎర్ర పెదవులమీద—"

"క్షమ!" అన్నా నేను.

"కాదు——క్షయ!!"

తెల్లజేబు గుడ్డ రాయబారిగా వెళ్లాడు. దూరాన గార్బో కన్నీటి సరుల దొంతరలు.

తెల్లగుడ్డమీద......ఎర్ర చుక్కలు రెండు!! గార్బో తిలకమేమో! కాదు...యీ "చీకటి" నా జిందగీ కిచ్చిన కాన్కలు!!!

"ఓ యియాగో...యియాగో!..."మారులేదు! "మొరాకో" ముల్లులు చింతచెట్టు వ్రేళ్లను కుదిలించి వేస్తున్నయ్.

నా కర్చీఫు అరుణారుణ మయిపోతోంది. ప్రభూ-! ఈ అల్పుడికా—యింత విలువలేని కాన్క!!

లోకంకోసం చదువులు మంట గలిపిననాడు, స్నేహితుల కై బలవంతుల విరోధాన్ని ధిక్కరించిననాడు, ఛాందసులతో పోరాడి ఆప్తులకు దూరమైననాడు, న్యాయంకోరకు విశ్వగోళంతో కత్తి గట్టిననాడు, స్వాతంత్ర్యాభిలాషల్తో ఆత్మగౌరవానికై తెంపులేని బాధల్తో పస్తులు పరున్ననాడు-యీ అసహాయ శూరుడికి...యీ త్యాగికి ...గార్బో ఆశ చూపిన కాన్క కాదే...యీ నిశి ఎర్రజెండా!

ఈ ఎర్రజెండాకా...యీ అనంతస్వప్నాలు-! న్యాయమే ధ్యేయమై పూలమ్మిన పట్నంలో కట్టెలమ్మిన ధీరుడా! నీకు పీడితులే లక్ష్యమై వెన్నాడారు. దేశమే "కల" అయింది. వెన్ను చూపని వీరుడు ఎర్రజెండా ఝుళిపించాడు.

ఈ యెర్రజండా...తెల్లగా అవుపించింది కామోలు-ఆనాడు పారిపోయిన పిరికి పందులు...ఏ



సుందరమైన. పెదిమలనన్ని
చుంబించిందికి అశించే
నా పెదిమలు నిన్ను చుంబించవు
నీకోసం అవి తపించవు
నిన్ను చూస్తేనే కంపిస్తాయి
అందాన్నంతా ఆలింగనంలో
నలిపేసిందికి ఆశించే
నా బాహువులు నిన్ను
బంధించవు !
బాధించవు !
నీ గాలినైనా శోకవు
నీ రూపైనా తాకవు
నువ్వంటే వాటి కెందుకో ఆ భయం
నిన్ను చూస్తే వాటి కెందుకో
ఆ భీతి !
నీమీద భయం విడిచేస్తాను
నా సందేహ ముద్ర తుడిచేస్తాను
నిన్ను ప్రేమిస్తాను
నిరంతరంగా వాంఛిస్తాను
నిర్భయంగా చుంబిస్తాను
బాహువులతో బంధిస్తాను
నీవు నా రాణివి
నేను నీ వాడిని

——రచన : భార్గవ

---

నాటి కుళ్లు కుక్కలో తిరిగి ముట్టడిస్తున్నాయి. ఈ దిక్కుమాలిన పెసిమిష్టుల్తో పోరాడిన నీగుండె నుండే...నీకొక కానుక కల్పించబడింది. "ఇయాగో" గోరీనుంచి పలుకుతున్నాడు-విను-!

గార్బో కళ్లనీళ్లు మాయమయినాయి - మైలురాయితో సహా! అలసిపోయావు. విశ్రాంతి తీసుకో! "రా-గా"ను ఖిన్న పరిచినందుకు క్షమిస్తానన్నాడు. చేతపెట్టుకోకు నీ యెర్రజెండా పతనమైతే యీ చదువుతున్న వాళ్ల పెసిమిజం నశిస్తుంది. ఇక రేపులే మనకు మధుర ఘట్టాలు!!!